అబద్ధాలతో కాలం గడుపుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

- మాజీ జడ్పీటీసీ సైదిరెడ్డి

మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి

హుజూర్‌నగర్ రూరల్, మార్చి 31: సీఎం రేవంత్‌రెడ్డి హామీలను అమలు చేయకుండా అబద్ధాలతో కాలం గడుపుతున్నారని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు, మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి విమర్శించారు. సోమవారం మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజూర్‌నగర్ వేదికగా నిర్వహించిన సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి అనేక అసత్యాలు మాట్లాడారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం, సీతారామ, దేవాదుల వంటి ప్రాజెక్ట్‌లను పూర్తి చేయడంతో రాష్ట్రంలోని రైతాంగం 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అసత్య ప్రచారాలు మాని పరిపాలనపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. సన్నబియ్యం పంపిణీ అమలు విషయంలో ప్రజలకు అనేక సందేహాలు ఉన్నాయని అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ కీత జయమ్మధన మూర్తి, మాజీ వైస్ ఎంపీపీ మల్లేపల్లి వీరబాబు, నాయకుడు చింతకుంట్ల శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షుడు కీత కృష్ణమోహన్, నాయకుడు నర్సింహారావు పాల్గొన్నారు.

తాడువాయి సొసైటీలో అవినీతిపై విచారణ జరిపించాలి

- సీపీఎం మండల కార్యదర్శి శ్రీరాములు

సమావేశంలో మాట్లాడుతున్న బుర్రి శ్రీరాములు

మునగాల, మార్చి 31: మండలంలోని తాడువాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంపై వస్తున్న అవినీతి ఆరోపణలపై జిల్లా అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి ఎంత అవినీతి జరిగిందో బయట పెట్టాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొసైటీలో కోటి రూపాయల వరకు అవినీతి జరిగిందనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. రుణాలు తీసుకున్న రైతులు తిరిగి డబ్బులు చెల్లించినప్పుడు రసీదులు ఇచ్చారు కానీ బ్యాంక్ ఖాతాలో జమచేయలేదని ఆరోపించారు. గొర్రెలు, గేదెల లోన్లు తీసుకున్న రైతులు వాటి పేరుతో ఇన్సూరెన్స్ డబ్బులు కడితే ఆ డబ్బులు కూడా మాయచేశారని, పెట్రోల్ బంక్ పేరుతో రూ.25 లక్షలు గోల్ మాల్ చేశారని పేర్కొన్నారు. వీటిపై విచారణ జరిపించాలని అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు గండు వరమ్మ, యంపటి బ్రహ్మం, మారం వెంకటరెడ్డి, నాయకులు చంద్రయ్య, వెంకటాద్రి, స్టాలిన్‌రెడ్డి, సుందరయ్య, స్వరాజ్యం పాల్గొన్నారు.

మేళ్లచెర్వు వాసికి గ్రూప్-1లో 384వ ర్యాంక్

రాజశేఖర్‌రెడ్డి

మేళ్లచెర్వు, మార్చి 31: గ్రూప్-1 ఫలితాల్లో మేళ్లచెర్వుకు చెందిన వట్టే రాజశేఖర్‌రెడ్డి 460 మార్కులతో రాష్ట్రస్థాయిలో 384 ర్యాంక్ సాధించారు. మేళ్లచెర్వులోని నవభారతి పాఠశాలలో పదో తరగతి చదివిన రాజశేఖర్‌రెడ్డి అనంతరం బాసర ట్రిపుల్ ఐటీలో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన రాజశేఖర్‌రెడ్డిని తల్లి కష్టపడి చదివించారు. గతంలో గ్రూప్-4లో ఉద్యోగం సాధించి కోదాడ మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఆయన ఇటీవల విడుదలైన గ్రూప్-2,3 ఫలితాల్లో కూడా మంచి ర్యాంకులు సాధించారు. పేదరికాన్ని జయించి పట్టుదలతో నాలుగు ఉద్యోగాలు సాధించిన రాజశేఖర్‌రెడ్డిని బంధుమిత్రులు అభినందించారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

బహుమతులను ప్రదానం చేస్తున్న ఎస్ఐ శ్రీనివాస్‌నాయుడు

ఆత్మకూర్.ఎస్, మార్చి 31: ఉగాది పండుగ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన ఎస్ఐ శ్రీనివాస్‌నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలు విజయవంతంగా ముగిశాయి. విజేతలకు ఆదివారం రాత్రి ఎస్ఐ శ్రీనివాస్‌నాయుడు, నిర్వాహకులు బహుమతులను ప్రదానం చేశారు. కబడ్డీ పోటీల నిర్వహణకు సహకరించిన శ్రీనివాస్‌నాయుడును గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి, కాకి కృపాకర్‌రెడ్డి, పందిరి రాంరెడ్డి, కసగాని బ్రహ్మంగౌడ్, గునగంటి మల్సూర్, భిక్షం, ఆవుల సింహాద్రి పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన భర్త

గుర్రంపోడు, మార్చి 31: కట్టుకున్నవాడే కాలయముడై భార్యను దారుణంగా హత్య చేసిన సంఘటన మండలంలోని తెరాటిగూడెంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై పసుపులేటి మధు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దుప్పెల్లి అరుణ(40)ను ఆమె భర్త కిరణ్ ఇంట్లోనే మధ్యాహ్న సమయంలో కత్తితో మెడ కోసి హత్య చేసి పరారయ్యాడు. తీవ్ర రక్త స్రావంతో ఇంటి బయట పడిపోగా చుట్టు పక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. భార్య, భర్తల మధ్య గొడవ హత్యకు కారణంగా భావిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన దుప్పల్లి కిరణ్‌తో 12 సంవత్సరాల క్రితం తెరాటిగూడెం గ్రామానికి చెందిన కన్నెబోయిన అరుణతో ప్రేమ వివాహం జరిగింది. వీరికి నాలుగు సంవత్సరాల కుమారుడు ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రంలో సాఫీగా జరిగిన సంసారం ఆ తర్వాత వీరు తెరాటిగూడేనికి మకాం మార్చారు. అప్పటి నుంచి తరుచుగా భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. గొడవలకు గల కారణాలు తెలియరాలేదు. సంఘటన స్థలాన్ని ఇన్‌చార్జి సీఐ డి.రాజు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ దవఖానాకు తరలించారు. కన్నెబోయిన శ్రీను ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★ Wanted Sales Executives @ Miryalaguda, Unic Chem Technologies to make Best Future in Water Treatment Plants & Chemicals. Ph: 9573244611, raju@unicchem.com NT-330933

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

మరిన్ని వివరాలకు: నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777630	భోనగిరి : 9182777638

ఘనంగా రంజాన్

- జిల్లా వ్యాప్తంగా ఈద్గాలు, మసీదుల్లో ప్రార్థనలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నల్లగొండలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు చెబుతున్న మంత్రి వెంకట్‌రెడ్డి

రామగిరి/నీలగిరి, మార్చి 31 : రంజాన్ సందర్భంగా నెలరోజులు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు నెలవంక దర్శనంతో దీక్షలు వీడారు. సోమవారం ఈద్ ఉల్ ఫిత్ర్)ను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆత్మీయ ఆలింగనాలు, రంజాన్ శుభాకాంక్షలతో పండుగ సందడి కనిపించింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి షీర్‌ఖుర్మా సేవించి సంతోషంగా గడిపారు. ప్రార్థనలకు వెళ్లడానికి ముందు ముస్లింలు పేదలకు దాన ధర్మాలు చేశారు. ప్రార్థనల సందర్భంగా ముస్లింలతో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. నల్లగొండలోని మునుగోడు రోడ్డు ఈద్గా వద్ద మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ ప్రార్థనల సందర్భంగా మునుగోడు రోడ్డులోని ఈద్గా వద్ద ఎస్పీ శరత్‌చంద్ర పవార్ బందోబస్తును పర్యవేక్షించారు.

మాజీ ఎమ్మెల్యే కంచర్ల శుభాకాంక్షలు

రంజాన్ పురస్కరించుకుని సోమవారం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి నల్లగొండలోని పలువురు ముస్లిం మతపెద్దలు, మౌలానాల ఇంటికి వెళ్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మౌలానా బషీరొద్దీన్, మౌలానా ఎహసానొద్దీన్ నివాసాలకు ఆయన వెళ్లారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిరంజన్ వలీ, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్స్ అభిమన్యు శ్రీనివాస్, మారగోని గణేశ్, రావుల శ్రీనివాసరెడ్డి, మెరుగు గోపి, నాయకులు జమాలుద్దీన్ ఖాద్రీ, సయ్యద్ జాఫర్, మౌలానా బషీర్, అబ్రార్, అన్వర్ పాషా, ఖోమేజ్, సోహెల్, శంషోద్దీన్, నకి హుస్సేన్, నూర్, అన్సారీ, పర్హాన్, పరీధ్, ఆర్.మహేందర్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి ఉన్నారు.

మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ ఖబరస్తాన్‌లో, అవంతీపురం ఈద్గా వద్ద ముస్లింలకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ కూడా ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మగ్ధుం పాషా, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఎండీ ఇలియాజ్, బాలెషహీద్, షోయబ్, హబీబ్, బుల్లెట్ బాబా, రెహమాన్ పాల్గొన్నారు.

దామరచర్ల : వాడపల్లిలోని మజీద్‌లో, దామరచర్లతోపాటుగా పలు గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు. ముస్లింలకు బీఆర్ఎస్ నాయకుడు, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, కె. వీరకోటిరెడ్డి, డి.నారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

చండూరు : చండూరు మండలంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేశం, గండూరి జనార్ధన్, కమ్రుద్దీన్, షరీఫ్ పాష, ఎండీ నిరంజన్ అలీ, సయ్యద్ జావిద్, జిన్నా, లతీఫ్, షజ్జు పాష, ఎజాస్, ఖలీల్, రహీంబాబా పాల్గొన్నారు.

మునుగోడు : పట్టణ కేంద్రంలోని ఈద్గావద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కట్టంగూర్ : రంజాన్ పండుగను ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. దస్తగిరి, లతీఫ్‌ఖాన్, ముబిన్‌ఖాన్, ఎస్‌కే రహీం, అమీర్ ఖాన్, సయ్యద్ అలీ, లతీఫ్, ఉస్మాన్, అక్బర్, షకీల్, హఫీజ్, మన్సూర్ పాల్గొన్నారు.

కేతేపల్లి : కొర్లపహాడ్‌లో జరిగిన ప్రార్థనలో కాంగ్రెస్ నాయకుడు దైద రవీందర్ పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని ఇస్లాంపుర, పట్టణంలోని ఈద్గా వద్ద నిర్వహించిన రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

నార్కట్‌పల్లి : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి వేరువేరుగా ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక శ్రీధర్ పాల్గొన్నారు.

మత సామరస్యానికి పెట్టింది పేరు నల్లగొండ : మంత్రి కోమటిరెడ్డి

రామగిరి : నల్లగొండ మునుగోడు రోడ్డులోని ఈద్గా వద్ద జరిగిన ప్రార్థనలకు మంత్రి కోమటిడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. మతసామరస్యానికి నల్లగొండ పెట్టింది పేరని అన్నారు. ఇటీవల నల్లగొండ నిర్వహించిన ఇస్తేమాలో సుమారు 50వేల మంది పాల్గొన్నారని తెలిపారు. లతీఫ్ సాబ్ దర్గా ఉర్సుకు ప్రతి సంవత్సరం వివిధ ప్రాంతాల నుంచి వస్తారని చెప్పారు. లతీఫ్ సాబ్ గుట్టపై రూ.100 కోట్లతో ఘాట్‌రోడ్డు నిర్మిస్తున్నామని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. లతీఫ్ సాబ్ గుట్ట నుంచి బ్రహ్మంగారి గుట్టకు రోప్ వే నిర్మిస్తున్నామని, బ్రహ్మంగారి గుట్టపై కూడా ఘాట్ రోడ్డు వేయిస్తున్నట్లు చెప్పారు. రూ. 500 కోట్లతో కొత్త బైపాస్ రోడ్డు టెండర్లు వేశామని, వారం రోజుల్లో పనులు మొదలవుతాయని తెలిపారు.

నార్కట్‌పల్లిలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నల్లగొండలో మౌలానా బషీరొద్దీన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

ఎమ్మెల్సీ నెల్లికంటికి ఆత్మీయ స్వాగతం

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యాన్ని సన్మానిస్తున్న స్థానిక నాయకులు

మునుగోడు, మార్చి 31 : సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన విషయం తెలిసిందే. సోమవారం ఆయన స్వగ్రామం మునుగోడు మండల పరిధిలోని ఎలగల గూడెం వచ్చారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు, గ్రామస్తులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

ట్రాక్టర్లు, కల్టివేటర్స్ దొంగల ముఠా అరెస్ట్

- నలుగురి రిమాండ్

స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లతో డీఎస్పీ రాజశేఖర్‌రాజు

త్రిపురారం, మార్చి 31: ఈ మధ్య కాలంలో త్రిపురారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ట్రాక్టర్లు, దున్నడానికి ఉపయోగించే వ్యవసాయ పరికరాలను దొంగతనం చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. త్రిపురారం పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కొంతకాలంగా మండల పరిధిలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని, నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు మార్చి 30న త్రిపురారం ఎస్ఐ వై.ప్రసాద్, అతని బృందం మండలంలోని అంజనపల్లి గ్రామ శివారులో వాహనాలను తనిఖీలు చేస్తుండగా వేముల నాగరాజు తన స్వరాజ్ ట్రాక్టర్‌పై కల్టివేటర్, ఆప్‌వీల్స్, ట్రాక్టర్ గొర్రు వేసుకొని వెళ్తున్నాడు. అతని ముందు ఒక గ్లామర్ బండిపై డేగావత్ బాబునాయక్, వెనుక ఎరుకల శివ, గద్దల రాజులు వెళ్తుండడంతో ఎస్ఐకు అనుమానం వచ్చింది. ఆ నలుగురిని ఆపి విచారించగా నేరం ఒప్పుకున్నారు. వేముల నాగరాజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దాచెపల్లి మండలం పెదగార్లపాడుకు చెందిన నారాయణ్‌రావు అనే వ్యక్తి వద్ద 30 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ సమయంలో డేగావత్ బాబునాయక్ కూడా తన ఇంటి ఈఎంఐ కట్టడానికి ఇబ్బందులు పడుతుండడంతో ఇద్దరు కలిసి దొంగతనం చేయాలనుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల శివారులో, ఖాళీ ప్రదేశాల్లో, జన సంచారం లేని పంట పొలాల వద్ద ఉంచిన ట్రాక్టర్లు, ట్రాలీలు, వ్యవసాయ పనిముట్ల కోసం పగటి సమయంలో రెక్కీ నిర్వహించేవారు. ఆ తరువాత రాత్రి సమయంలో నాగరాజు ట్రాక్టర్‌తో దొంగతనం చేసేవారు. గత మూడు నెలల నుంచి నాగరాజు, బాబునాయక్ ఇద్దరు కలిసి బొంత శంకర్‌తో కలిసి త్రిపురారం మండలం బెజ్జికల్ శివారులో ఉన్న ట్రాక్టర్ ట్రాలీని.. మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన ఒగ్గు నవీన్‌తో కలిసి నిడమనూరు మండలం ధన్‌సింగ్‌తండా నుంచి రేగులగడ్డకు వెళ్లే దారిలో గల ఎయిర్‌టెల్ టవర్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న కోళ్ల ఫాం వద్ద ఉంచిన మహీంద్ర ట్రాక్టర్ ఇంజిన్, ట్రాలీని.. త్రిపురారం మారమ్మగూడెం పరిసర ప్రాంతాల్లో గల కాన్యతండా గ్రామంలో పంట పొలంలో ఉంచిన మహీంద్ర ట్రాక్టర్, ట్రాలీని.. నీలాయగూడెం గ్రామ శివారులో తుమ్ములూరి పెద మల్లారెడ్డి పొలం వద్ద కల్టివేటర్‌ను ఆంధ్రా ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడి రైతులకు అవి తమయేనని నమ్మబలికి తక్కువ ధరకు అమ్మి డబ్బులు పంచుకున్నారు. అమ్మిన వస్తువులను ఆంధ్రా ప్రాంత రైతుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. ఏ1గా వేముల నాగరాజు, త్రిపురారం మండం అంజనపల్లి గ్రామం, ఏ2గా డేగావత్ బాబునాయక్, పాల్తితండా, అంజనపల్లి గ్రామం.. ఏ3గా ఎరుకల శివ, తిప్పర్తి మండలం రామారం గ్రామం.. ఏ4గా గద్దెల రాజీవ్, త్రిపురారం మండలం బొర్రాయిపాలెం గ్రామం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. కేసును ఛేదించిన హాలియా సీఐ ధనుంజయ్ గౌడ్, త్రిపురారం ఎస్ఐ వై.ప్రసాద్, కానిస్టేబుళ్లు సత్తుపల్లి శ్రీనివాస్, నల్లగంతుల నర్సింహను డీఎస్పీ రాజశేఖర్‌రాజు అభినందించారు. మండలంలో అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనిపించినా, దొంగతనాలు, రేషన్ బియ్యం, ఇసుక దందాలు చేసినా పోలీస్‌స్టేషన్‌లో తెలియ చేసి సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో సిబ్బంది బొంగరాల వెంకన్న, రేఖా శ్రీనివాస్, చంద్రశేఖర్, రాంబాబు తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం

ఆనంద్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

త్రిపురారం, మార్చి 31: మండల కేంద్రంలో ఇటీవల మృతిచెందిన పాటిబండ్ల ఆనంద్‌కుమార్ కుటుంబానికి సోమవారం బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామి ఇచ్చారు. ఆయన వెంట నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, రాంబాబు, నగిరి శ్రీను ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల సాయం

మునుగోడు, మార్చి 31 :మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామానికి చెందిన ఆవుల రాములు భార్య సుగుణమ్మ ఇటీవల అనారోగ్యంతో చనిపోయింది. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రూ.10వేలు పంపగా బీఆర్ఎస్ నాయకుడు దోటి సైదులు ఆధ్వర్యంలో సోమవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. దోటి తిరుపతయ్య, బొజ్జ శ్రీను, ఆడెపు సైదులు, రేవెల్లి నరసింహ, బూడిద నరసింహ, విశ్వనాథులు, పూర్ణాచారి, వాసు, మల్లేశ్, బద్దుల గాలయ్య, బండమీది లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

పుట్టల కృష్ణయ్య

వేములపల్లి, మార్చి 31: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన వేములపల్లి మండల కేంద్రంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పుట్టల కృష్ణయ్య (49) ఎస్సీ కాలనీలో సమీపంలో రోడ్డు దాటుతుండగా మిర్యాలగూడ నుంచి నల్లగొండ వైపు గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ సంఘటనలో కృష్ణయ్య తలకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108 వాహనంలో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే కృష్ణయ్య మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి భార్య జయలలిత, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు

జిల్లా జైలులో రోగుల కార్డులను పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు

నీలగిరి, మార్చి31 : ఖైదీల్లో మార్పు కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని జీవితాన్ని మార్చుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు అన్నారు. సోమవారం ఆయన జిల్లా జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీలతో మాట్లాడి వారికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా కల్పిస్తున్న ఉచిత న్యాయ సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. కారాగారం లోపల ఖైదీలకు కల్పిస్తున్న సదుపాయలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులకు శిక్షలు అనుభవిస్తున్నారని, జైలు నుంచి విడుదల అయిన తరువాత అలాంటి తప్పులు జరుగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నిరుపేద ఖైదీల కోసం ప్రభుత్వమే ఉచిత న్యాయ సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి మంజులా సూర్యావోర్, జిల్లా జైలు సూపరింటెండెంట్ జి.ప్రమోద్, చీఫ్ లీగర్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.భీమార్జున్‌రెడ్డి, డిప్యూటీ జైలర్ ఎం.నరేశ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త విగ్రహావిష్కరణ

అంగోతు హర్ష విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా, మార్చి 31 : అనుముల మండలం వీర్లగడ్డ తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అంగోతు హర్ష గతేడాది గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు అంగోతు మురళి తన తండ్రి విగ్రహాన్ని తండాలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంగోతు హర్ష విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగోతు హర్ష బీఆర్ఎస్ పార్టీకి అంకితభావం గల కార్యకర్త అని, ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంగోతు బాబురావునాయక్, మాజీ సర్పంచ్ సంధ్యారాము, మనాది పురుషోత్తం యాదవ్, అశోక్, బీమా నాయక్, మురళి, హరి, చంద్రమౌళి, రమేశ్, హదీరామ్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన

నల్లగొండలో నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లిం నాయకులు

రామగిరి, మార్చి 31 : కేంద్ర ప్రభుత్వం మైనార్టీల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నదని, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ - 2024 బిల్లును వ్యతిరేకిస్తున్నామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీం అన్నారు. మునుగోడు రోడ్డులోని ఈద్గావద్ద సోమవారం ముస్లింలతో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్లు మతపరమైన హక్కులకు భంగం కలిగిస్తుందని తెలిపారు. దీనిపై దేశ వ్యాప్తంగా 31 మంది సభ